

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

14 మే 2025 పేజీలు : 08

# గరళ గంఠుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

ఎంతో ఉన్నత ఆశయంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ల ప్రారంభోత్సవం జాతరను తలపిస్తోంది. ఒకే రోజు ఐదు వాటర్ ప్లాంట్లను ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి ఉదయగిరి మండలం వెంకట్రావుపల్లిలో వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. మెట్ట ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చుతూ అండగా నిలుస్తున్నారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో అతిధులకు పూల వర్షం కురిపిస్తూ బాణా సంచాలు పేలుస్తూ డీజే కోలాటం, బ్యాండ్ మేళం నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్‌ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. మోటార్ బటన్ నొక్కి మంచినీటిని సరఫరా చేశారు. కొళాయిల వద్ద, మహిళలకు బిందెలతో నీటిని అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉదయగిరి నియోజకవర్గం అంటే నాకు అమితమైన ప్రేమ అని తెలిపారు. ఈ నియోజకవర్గ నుండే మొట్టమొదటిసారి వీపీఆర్ అమృత ధారను ప్రారంభించానన్నారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా 170 వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేశానని తెలిపారు. నియోజకవర్గంలో వెంకట్రావుపల్లితో 32 వాటర్ ప్లాంట్స్ పూర్తయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని రానున్న రోజుల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకు వస్తాయని తెలిపారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. అన్నను అడిగిందే తనువుగా వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్లను అందిస్తున్నారన్నారు. గరళ కంఠుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత

-మిగతా 2లో

- విషానికి విరుగుడు వీపీఆర్ అమృత ధార
- నియోజకవర్గంలో 36 అమృతధార వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు
- ఒకే రోజు 5 వాటర్ ప్లాంట్ల ప్రారంభోత్సవం





## మంత్రి నిమ్మలను కలిసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడును అమరావతి సచివాలయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. దేగపూడి - బండేపల్లి కాలువ నిర్మాణం, సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునికీకరణ, కండలేరు ఎడమ కాలువ తదితర పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రికి విన్నవించారు. లస్కర్ల సమస్య పరిష్కరించాలని మంత్రితో చర్చించారు.

- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆలయాల అభివృద్ధి
- ఆగమ పండితుల నిర్ణయాల మేరకే ఆలయాల్లో పూజాకైంకర్యాలు
- మంచి రుచి, శుచి గల అన్నప్రసాదం అందించడానికి చర్యలు

2లో



## రాష్ట్రంలో మరో 16 ఆలయాల్లో ప్రతి నిత్యం అన్న ప్రసాదం

నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :

రాష్ట్రంలో మరో 16 ప్రముఖ ఆలయాల్లో ప్రతినిత్యం అన్న దాన కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

- ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత, భక్తుల భద్రతకు పెద్దపీట
- ప్రముఖ ఆలయాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ
- ప్రతి ఆలయంలోనూ భక్తులు సంతృప్తి చెందేలా ఏర్పాట్లు
- రాష్ట్ర దేవా దాయ శాఖ మంత్రి ఆనం

## భూ వివాదాల పరిష్కారమే రీ-సర్వే లక్ష్యం

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




నెల్లూరు, మేజర్‌న్యూస్ :

రైతులు అధికారులతో సహకరించి భూ రీసర్వే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామసభలో నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అనూషతో కలిసి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం 100 సంవత్సరాల క్రితం

-మిగతా 2లో

- రీ సర్వే ద్వారా భూ క్రయ విక్రయాలలో జరిగే మోసాలను.. భూ ఆక్రమణలను కూడా అరికట్టవచ్చు
- పాత భూ రికార్డులను సరి చేసి రీ సర్వే వివరాల ప్రకారం రైతులకు కొత్త పాస్ బుక్ మంజూరు చేస్తారు
- రీ సర్వే వలన భవిషత్తులో ఎటువంటి భూ వివాదాలు రాకుండా ఉంటాయి

# రాష్ట్రంలో మరో 16 ఆలయాల్లో ప్రతినిత్యం అన్నప్రసాదం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మరో 16 ప్రముఖ ఆలయాల్లో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఇటీవల దేవాదాయశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశం వివరాలు, సీఎం ఆదేశాల మేరకు దేవాదాయశాఖలో అమలు చేస్తున్న కార్యక్రమాలను మంత్రి వివరించారు. ఆలయాల్లో అన్న ప్రసాదం పూర్తిస్థాయిలో జరగాలని, రోజువారీగా మెనూ తయారు చేయాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వంటలు వండాలని, భక్తులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రధానమైన ఏడు ఆలయాలలో అన్న ప్రసాదం వితరణ ఇప్పటికే జరుగుతుందని, మరో 16 ప్రముఖ దేవాలయాలలో కూడా అన్న ప్రసాదం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు చర్యలు చేపడ్తున్నట్లు మంత్రి చెప్పారు. అన్న ప్రసాదం వితరణ కోసం ఎంత ఖర్చవుతుందనే వివరాలు సేకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఒకటి, రెండురోజులు మాత్రమే తెరిచే ఆలయాలు కొన్ని ఉన్నాయని, అందులో కందుకూరు సమీపంలోని మాలకొండ లక్ష్మీ నరసింహా ఆలయం ఒకటిగా మంత్రి చెప్పారు. మాలకొండలో ఇప్పటికే ప్రతి శనివారం అన్నదానం అందిస్తున్నప్పటికీ ఇక నుంచి ఒక ప్రత్యేక కార్యక్రమంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందిస్తామని మంత్రి చెప్పారు. ప్రతి దేవాలయంలో పూజా కార్యక్రమాలు ఆగమ పండితుల ఆధ్వర్యంలోనే జరగాలని, ఇందులో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఉండకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు అన్ని ఆలయాల్లో ఆగమ పండితుల నిర్ణయాల మేరకు పూజాకైంకర్యాలు చేపడుతున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. రాష్ట్రంలో ప్రధానంగా నాలుగు రకాల దేవాలయాలు ఉన్నాయని, ఆలయాలకు వచ్చే వార్షిక ఆదాయాన్ని బట్టి ఆలయాలు విడివిడిగా విభజించడం జరిగిందన్నారు. 6ఏ కేటగిరీలో ఉన్న 169 ఆలయాల్లో ఆ ఆలయాల్లో ఉన్న ఆదాయ వనరులను బట్టి, కొంచెం ఆదాయం వనరులు అధికంగా ఉన్న 22 ఆలయాల్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. భక్తుల భద్రత కోసం ప్రముఖ ఆలయాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారని, ఆ మేరకు చర్యలు తీసుకుంటామని ఆనం చెప్పారు. ప్రతి ఆలయంలో ఆధ్యాత్మికత భావన ఉట్టిపడేలా అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు ఆలయాల్లో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిగేలా, ప్రతిరోజూ తెల్లవారుజామునుంచే ఆలయాల్లో ఓంకారనాదం, మంత్రోచ్ఛరణలు వినిపించేలా, ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేసేలా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు. ప్రముఖ శక్తిపీఠం, జ్యోతిర్లింగమైన శ్రీశైలం ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలని, ఈ ప్రముఖ శైవ క్షేత్రం వచ్చేటువంటి భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, అలాగే శ్రీశైలం దేవస్థాన అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. శ్రీశైలంలో అటవీశాఖకు, దేవాదాయ శాఖకు మధ్య భూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అతిత్వరలో సమావేశం ఏర్పాటు చేయబోతున్నారన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం శ్రీశైలం దేవస్థానాన్ని తీర్చిదిద్దనున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రముఖ ఆలయాలు, శైవక్షేత్రాలతో పాటు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆదేశాలు, సూచనలు పాటిస్తూ దేవాదాయశాఖ అభివృద్ధికి చర్యలు చేపడ్తున్నామని, ప్రతి ఆలయంలోనూ భక్తులకు సంతృప్తికరంగా దర్శన, వసతి ఏర్పాట్లు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరించారు.

## రోడ్డు ప్రమాదం..ఇద్దరికి గాయాలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలం సాయిబాబా గుడి జాతీయ రహదారి బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కావలి వైపు నుండి నెల్లూరు వైపుకు వెళుతున్న మార్గంలో కావలి నుండి వస్తున్న బైక్ సాయిబాబా గుడి వద్ద ఆగి ఉన్న లారీ కంటైనర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరికీ గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న హైవే సిబ్బంది, పోలీసులు గాయపడిన వారిని నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడిన వారు కొడవలూరు మండలం నార్తు రాజుపాలెంకు చెందిన కిషోర్, మదన్‌గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# గరళ కంఠుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

*(మొదటి పేజీ తరువాయి)*

నియోజకవర్గ వ్యాప్తంగా 8 వాటర్ ప్లాంట్లను వేమిరెడ్డి ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరోజు అదనంగా మరో ఐదు వాటర్ ప్లాంట్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో అధికంగా ఫ్లోరైడ్ సమస్య ఉందని, దీనిని అధిగమించాలంటే సోమశిల జలాల ద్వారా ఇంటింటికీ కొళాయి అందించాలన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ నాయకులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, బీజేపీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు, జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు, ఎల్‌పి రమణారెడ్డి, తుమ్మల కిరణ్ కుమార్, ఎస్‌కే రియాజ్, సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి, సత్తెనపల్లి శ్రీరాములు, బొజ్జ నరసింహులు, నల్లపోగు రాజా, జనసేన రవీంద్రబాబు, బిజెపి నాయకులు నారాయణరెడ్డి, వెంకటస్వామి, ఎంపీటీసీ సభ్యులు ప్రకాష్, గానుగపెంట ఓబుల్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు రామ లక్ష్మణులు, తదితరులు ఉన్నారు.

### నిరంతరాయంగా ట్రై సైకిల్ అందజేత

దివ్యాంగులకు తోడుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేపట్టిన ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ అందజేత కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది. మంగళవారం వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం అనంతరం నలుగురు దివ్యాంగులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డితో కలిసి ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు అందజేశారు. ట్రై సైకిళ్ళు అందుకున్న వారిలో తిమ్మసముద్రం గ్రామానికి చెందిన గుర్రాల మాలకొండయ్య, బ్రాహ్మణక్రాకకు చెందిన కర్ర వెంకటసుబ్బయ్య, గోపాలచార్యులు, లింగరాజు అగ్రహారం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ సుబ్బానాయుడు ఉన్నారు.

అలాగే ఉదయగిరి మండలం వెంకట్రావుపల్లెలో వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఇద్దరు దివ్యాంగులు తమకు ట్రై సైకిళ్ళు కావాలని ఎంపీ వేమిరెడ్డికి విజ్ఞప్తి చేయగా ఆయన వెంటనే త్వరలోనే అందజేస్తామని హామీనిచ్చారు. దీంతో దివ్యాంగులు సంతోషంతో ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## భూ వివాదాలు పరిష్కారమే రీ సర్వే లక్ష్యం



*(మొదటి పేజీ తరువాయి)*

రూపొందించిన రికార్డులు ఆధారంగా భూ లావాదేవీలు నిర్వహిస్తున్నామన్నారు. అడ్వాన్సడ్ శాటిలైట్ టెక్నలాజితో నిర్వహించే లాండ్ రీసర్వే ప్రక్రియ ద్వారా ఒక గ్రామంలో ప్రభుత్వ భూములు ఎన్ని ఉన్నాయి.. పట్టా భూములు ఎన్ని ఉన్నాయి.. అనే లెక్క తేలుతుందన్నారు. గ్రామాలలో భూ వివాదాలు పరిష్కరించడమే రీ సర్వే గ్రామసభ యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. ల్యాండ్ రీ సర్వే ద్వారా భూ క్రయ, విక్రయాలలో జరిగే మోసాలను అరికట్టడమే కాకుండా, భూ ఆక్రమణలను కూడా అరికట్టవచ్చున్నారు. ప్రజల ఆస్తి హక్కు కాపాడబడడం కోసమే ఈ భూ రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టినట్టు పేర్కొన్నారు. రీ సర్వే అధికారులతో సహకరించి భూములకు సంబంధించి కచ్చితమైన కొలతలు వేసుకోవలసిందిగా ఆమె రైతులకు విజ్ఞప్తి చేశారు. శాటిలైట్ అడ్వాన్స్ టెక్నాలజీతో భూ హద్దులు నిర్ణయించి ప్రభుత్వమే భూములకు హద్దురాళ్లు ఏర్పాటు చేస్తుందన్నారు. పాత భూ రికార్డులలో ఏవైనా అవకతవకలుంటే సరి చేసి రీ సర్వే వివరాల ప్రకారం రైతులకు కొత్త పాస్ బుక్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే వలన భవిషత్తులో ఎటువంటి భూ వివాదాలు రాకుండా ఉంటాయన్నారు. శాస్త్రీయంగా జరుగుతున్న ఈ రీ సర్వే ప్రక్రియ పూర్తి అయ్యాక అధికారులు సేకరించిన భూ వివరాలను డిజిటలైజ్ చేస్తారని ఇప్పటి దాకా చెలామణిలో ఉన్న పాత సర్వే నెంబర్లు రద్దయి లేటెస్ట్ టెక్నాలజీతో రూపొందించిన డిజిటల్ డైగ్లాట్ ప్రకారం రాబోయే రోజులలో భూ లావాదేవీలు నిర్వహణ జరుగుతుందన్నారు. రీ సర్వేకు సంబంధించి ఎవరికైనా ఎటువంటి అనుమానాలు, అభ్యంతరాలు ఏవైనా ఉంటే గ్రామసభలో పాల్గొన్న అధికారులు మీ సందేహాలను నివృత్తి చేస్తారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, వేగూరు సర్పంచ్ కరేటి అమరావతి, తహసీల్దార్ నిర్మలానంద బాబా, రీసర్వే డిప్యూటి తహసీల్దార్ మధు, ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, డిప్యూటి తహసీల్దార్ నాజర్, ఎంపిపి పార్వతి, కోవూరు టీడీపీ అధ్యక్షులు ఇంత మల్లారెడ్డి, స్థానిక నాయకులు వేగూరు సుబ్బానాయుడు, దారా విజయబాబు, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, కొల్లారెడ్డి సునీల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బాలరవి, గుత్తికొండ వెంకయ్య, మల్లికార్జున, నాగిరెడ్డి, శ్యాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతమ్మకు పాతవంగల్లు వాసుల కృతజ్ఞతలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం పాతవంగళ్ళు పంచాయతీ పరిధిలోని వడ్డిపాలెం ఊరు మొత్తానికి తాగునీరు అందించే బావిలో వేసవి సందర్భంగా నీళ్లు అడుగంటి పోయాయి. బావిలో పూడిక తీయిస్తే తప్ప ఆ గ్రామానికి తాగునీళ్లు అందని పరిస్థితి. గ్రామస్తులంతా ఏకమై ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి తమ తాగునీటి బావి పరిస్థితి వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి బావిలో పూడిక తీతకు సంబంధించి అధికారులను ఆదేశించారు. ప్రశాంతమ్మ ఆదేశాలతో రంగంలోకి దిగిన పంచాయతీరాజ్ అధికారులు పాతవంగల్లు టీడీపీ నాయకులు యుగంధర్ సింగ్, సర్పంచ్ లక్ష్మిబాయ్‌ల ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన పూడిక తీత పనులు చేపట్టారు. పూడిక తీయడంతో బావిలోకి ఊట నీళ్లు చేరాయి. వడ్డిపాలెంవాసుల తాగునీటికి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మకు ఊరు ఊరంతా కృతజ్ఞతలు తెలిపారు. సమస్య చెప్పగానే స్పందించే ప్రశాంతమ్మ లాంటి ఎమ్మెల్యేను ఇన్నేళ్ళుగా చూడలేదని ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.

# 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్‌లో 1.22 కోట్ల అభివృద్ధి

- కోటంరెడ్డి సోదరుల సహకారం మరువలేనిది
- టీడీపీ డివిజన్ అధ్యక్షులు గుద్దేటి చెంచయ్య



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గంలో గత 11 నెలలుగా 1.22 కోట్ల అభివృద్ధి పనులు నిర్వహించినట్లు తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షులు గుద్దేటి చెంచయ్య తెలిపారు. నెల్లూరు నగరంలోని వెంకట్ రెడ్డి నగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్ వెంకట్ రెడ్డి నగర్, వీవర్స్ కాలనీ, వీఎంఆర్ నగర్ తదితర ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి తమ సహాయ సహకారాలు అందించి నిధులు మంజూరు చేశారు. డివిజన్లో ఏ సమస్యలు ఉన్నా వెంటనే స్పందిస్తూ భరోసా కల్పిస్తున్నారన్నారు. టీడీపీ క్లస్టర్ ఇంచార్జి కనపర్తి గంగాధర్, ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ మాజీ డైరెక్టర్ తిప్పిరెడ్డి మమతారెడ్డి, రూరల్ మైనార్టీ అధ్యక్షులు అస్లాం, జిలానీ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ నగర్‌లో అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసుకున్నాయని ఈ నెల 15వ తేదీన వీటిని ప్రారంభిస్తున్నామన్నారు. అభివృద్ధికి మారుపేరు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి అన్నారు. కార్యక్రమంలో గీతా క్రిష్ణ, నవీన్ రెడ్డి, దస్తగిరి, మౌలాలి, నరేంద్ర రెడ్డి, కృష్ణ, ఖాదర్, వాజిద్, జావిద్, రజిని, నారాయణ, జయరాం, రాజా, సూరి తదితరులు పాల్గొన్నారు.

# చెరువుకట్ట గిరిజన కాలనీలో దుస్తులు పంపిణీ




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ శివార్లలోని గిరిజన కాలనీలలో నివసించే యానాది సామాజిక వర్గ ప్రజలకు రెడ్‌క్రాస్ అండగా ఉంటుందని కావలి రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి తెలిపారు. ప్రపంచ రెడ్ క్రాస్ దిన వారోత్సవాలలో భాగంగా మంగళవారం చెరువుకట్ట సంఘం గిరిజన కాలనీలో నివసించే 90 కుటుంబాలకు దుప్పటి, చీర, లుంగీ, తువ్వాలులతో కూడిన దుస్తుల కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా హరినారప రెడ్డి మాట్లాడుతూ.. కావలి ఆర్డీఓ, రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఎం.సన్నీ వంశీకృష్ణ ఆదేశం మేరకు కావలి పట్టణ శివార్లలో ఉన్న గిరిజన కాలనీలలో ఉన్న యానాది సామాజిక వర్గ కుటుంబాలపై సర్వే నిర్వహించి వారి సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్య, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి తగు సహకారం అందిస్తామని అన్నారు. కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు మాట్లాడుతూ.. 10 తరగతి వరకు చదివిన యువతులకు హోమ్ నర్సింగ్‌లో శిక్షణ, యువకులకు మోటార్ వెహికల్ డ్రైవింగ్ నందు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని, అందుకొరకు ప్రస్తుతం ఉన్న రెడ్‌క్రాస్ రక్తకేంద్రం భవనంపై మరో అంతస్తు నిర్మించి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వాలంటీర్లు పద్మావతి, ధీరజ్, భార్గవ్, చరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై ఎమ్మెల్యే కాకర్లకు మహిళలు పిర్యాదు

- ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు, బెల్టు అమ్మే వారి తాట తీయండి
- అధికారులకు ఆదేశాలిచ్చిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపి, బెల్ట్‌పై తాట తీయాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం ఉదయగిరి మండలం వెంకట్రావుపల్లిలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీపీఆర్ అమృత ద్వారా వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారని గ్రామ మహిళలు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అక్కడ ఉన్న అధికారులను పిలిచి ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకొని తాట తీయాలని ఆదేశాలిచ్చారు. ఆదేశాలు అందుకున్న అధికారులు బెల్ట్ నిర్వహణపై ఆరా తీస్తున్నారు. అదేవిదంగా ఉపాధి పనులు కల్పించాలని మహిళ లు ఆయన దృష్టికి తేవడంతో పీల్డ్ అసిస్టెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పనులు కల్పించాలని పీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. త్వరలో గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని ఆసభలో పిర్యాదు లు లేకుండా చూడాలని తెలిపారు. దీంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి అభినందనలు తెలియజేశారు.

# ఉచిత కుట్టు మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో కుట్టు మిషన్ల శిక్షణ తరగతుల కేంద్రాన్ని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ భవనంలో బహిరంగ సభ తదుపరి ప్రాథమిక పాఠశాలలో కుట్టు మిషన్ల శిక్షణ తరగతి కేంద్రం ప్రారంభోత్సవంకు ముందుగానే టీడీపీ మండల అధ్యక్షుడు కట్ట మోహన్ కృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, దిలీప్ నాయడు, ఏపిఓ సురేంద్ర, ఏపీఎం చంద్రశేఖర్, పంచాయతీ సెక్రటరీ ఇంద్రాణి తదితరులు ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్‌తో కలిసి పాత హాస్పిటల్, ప్రాథమిక పాఠశాలను పరిశీలించి ముందుగానే ఏర్పాటు చేయడంతో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మంగళవారం ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ మహిళలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. కుట్టు మిషన్లు ఆన్లైన్లో అప్లై చేసుకోవడమే కాకుండా కుట్టు మిషన్లు ఉచిత శిక్షణలో సరిపడు హాజరు ఉండాలని తెలియజేశారు. అనంతరం వినతి పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, తహసిల్దార్, టీడీపీ మండల అధ్యక్షుడు కట్ట మోహన్ కృష్ణారెడ్డి, దిలీప్ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, కరుణ శ్రీనివాసులు నాయుడు, ప్రసన్న కుమార్ రెడ్డి, రవణ అప్ప నాయుడు, వెంకటేష్, విజయ్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి పోలయ్య, శ్రీనివాస నాయుడు, రాఘవరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, వరిగొండ సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన బిట్రగుంట ఎస్ఐ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం బిట్రగుంట రైల్వే గేట్ వద్ద బిట్రగుంట ఎస్సై బోజ్య నాయక్ ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లైసెన్సు లేని వాహనదారులకు భారీ మొత్తంలో చలానాలు విధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు వారి పిల్లలకు లైసెన్సులు లేకుండా వాహనాలు ఇవ్వవద్దని ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది మైనర్‌లు మృతి చెందినట్లు ఆయన తెలిపారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ఆర్ఎస్సార్ విద్యార్థులు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం పరిధిలోని ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాలలో 100శాతం ఫస్ట్ క్లాస్, 89శాతం డిస్టెన్స్ మార్కులతో ఎం.శివ చరిత్ర (97.4వాతం), ఎం.మనస్విని (97.2శాతం), కె.చేతన్ నాగసాయి (96.6శాతం), జీవ.వి సంజన (96.6శాతం) మార్కులను సాధించారు.. సీబీఎస్ఈ ఇంటర్ ఫలితాలలో 100శాతం ఫస్ట్ క్లాస్, 80శాతం డిస్టెన్స్ మార్కులతో ఈ. లక్ష్మి హాసిని (92.4శాతం), డి.భవ్యశ్రీ (91.4శాతం), బి.నిఖిలేష్ (90.6 శాతం) మార్కులను సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు.

## ఉర్దూ అకాడమీని పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరిలోని ఉర్దూ అకాడమీని టీడీపీ నేత మాజీ జడ్పీ ఛైర్మెన్ చేంచలబాబు యాదవ్ మంగళవారం స్థానిక టీడీపీ నాయకులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇక్కడ ఉన్నా ఉర్దూ అకాడమీని గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని, తిరిగి కూటమి ప్రభుత్వం ఉర్దూ ఆకాడమీ ప్రారంభించడం సంతోషకరమన్నారు. మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, టీడీపీ మండల కన్వీనర్ బయన్న అభ్యర్థన మేరకు ఉర్దూ ఆకాడమీని పరిశీలించామని కూటమి ప్రభుత్వంలో ఇక్కడ మెరుగైన వసతు కల్పించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ బాధ్యతల స్వీకరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆలుతురు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీ.శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తూ పదోన్నతి పై ఇక్కడ నియమింపబడ్డారు. సందర్భంగా అధ్యాపకులు ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం అధ్యాపకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## మంత్రి నారాయణను కలిసిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం మాజీ టీడీపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు మంగళవారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణను విజయవాడలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. కార్పొరేషన్ పదవి బాధ్యతలను అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, పార్టీకి నీతి, నిజాయితీగా పనిచేస్తానని, నాకు అప్పచెప్పిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన్నలను పొందుతామని తెలిపారు.

# ప్రెస్‌క్లబ్‌కు శంకుస్థాపన త్వరలో నిర్వహిస్తాం : ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో వీలైనంత త్వరలోనే పాత్రికే యులకు ప్రెస్‌క్లబ్ శంకుస్థాపన చేస్తామని మంగళవారం స్థానిక ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పైలాన్ విశ్వాసంలో నిధులు నిందితులను అరెస్టు చేసిన పోలీసులకు అభినందనలు తెలిపారు. విలువలను దిగజార్చిన రాజకీయ నాయకులకు బుద్ధి చెప్పే విధంగా త్వరలో ప్రభుత్వ అధికారుల సమక్షంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల సమక్షంలో జిల్లా పాత్రికేయులకు సంబంధించిన యూనియన్ ప్రెసిడెంట్లు, అందర్నీ ఆహ్వానించి అందరి పాత్రికేయుల సమక్షంలో ప్రెస్ క్లబ్ శంకుస్థాపనకు శ్రీకారం చుడతామని తెలిపారు. సమాజంలో ఉండే సమస్యలను పదిమందికి చాటి చెప్పి ప్రజలను చైతన్య పరిచేతటువంటిదే పాత్రికేయుల విధానం ఏప్రిల్ 11, 2020వ తేదీన అర్ధరాత్రి పాత్రికేయులకు కాళ్లకం తెచ్చిన పాత్రికేయుల ముసుగులో కొంతమంది చేసినటువంటి ఘాతుకానికి పైలాన్ ప్రాజెక్టుకు సంబంధించినటువంటి స్థూపాన్ని కూల్చిన ముద్దాయిలను అరెస్టు చేసిన కావలి పోలీస్ వారిని జిల్లా ఎస్పీని అభినందించామని తెలిపారు. పాత్రికేయుల ముసుగులో కొంతమందిని ప్రలోభ పెట్టి రాజకీయ నాయకులు చేసిన రాజకీయ చదరంగంలో పైలాన్ని పోల్చడం జరిగిందని వారిని కనిపెట్టి మీడియా విలువలను కాపాడిన పోలీసులు ఉన్నతాధికారులు అందరిని కూడా అభినందిస్తున్నానని తెలిపారు. కావలిలో సంఘ సేవ చేసేటువంటి అన్ని ప్రజాసంఘాలను అన్ని పార్టీ నాయకులను అందరి పాత్రికేయులను ఆహ్వానించి ఒక వేదిక మీద ప్రెస్‌క్లబ్ భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అధికారుల అనుమతితో ప్రభుత్వ స్థలంలో ప్రెస్‌క్లబ్‌ని కట్టించి వారికి ఇవ్వబోతున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కూడా పాత్రికేయులను గౌరవిస్తుందని, ఎప్పుడూ కూడా వారికి అండగా ఉంటుందని సమాచారాన్ని అందించడంలో గాని, ఇచ్చినటువంటి సూచనలు సలహాలు పాటించడంలో గాని, సమాజంలో ఉన్నటువంటి లోపాలను వెలుగెత్తి చాటినప్పుడు దాన్ని సాదరంగా ఆహ్వానించడంలో ఎప్పుడు కూడా కావాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆహ్వానిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, కల్లుంట మధుబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర కమిటీ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం




**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సమావేశంలో మంగళవారం నెల్లూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ నెల్లూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ సునంద, నెల్లూరు రూరల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పోతురాజు రమాదేవి, సర్వేపల్లి మహిళా అధ్యక్షురాలు పాకం సంధ్యారాణిలు పాల్గొన్నారు. వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నందు జరిగిన పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, ఎమ్మెల్సీ అధ్యక్షతన మహిళా విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌ఛార్జ్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మను శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మహిళా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్ పర్సన్‌లు, మేయర్లు, మాజీమంత్రులు, మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు, జడ్పీ మాజీ చైర్ పర్సన్‌లు, మాజీ మేయర్లు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ మహిళా విభాగం చేపట్టదలచిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించారు.

## యధావిధిగా తిరుమల ప్రత్యేక దర్శనాలు

- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు
- అవసరమైన చర్యలను చేపడుతున్నామన్న మంత్రి ఆనం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సంతపేటలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కార్యాలయంలో మంగళవారం ఉదయం జరిగిన పత్రికా సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనాలను గతంలో ఏ విధంగా అయితే వీఐపీ సిఫార్సు లేఖలను స్వీకరిస్తున్నారో అదే తరహాలో ఇకపై కూడా టీటీడీ వారు ప్రత్యేక లేఖలను స్వీకరించుటకు నిర్ణయం తీసుకున్నారని, తదనగుణంగా వీఐపీ లేఖలను యధావిధిగా అనుమతించటానికి అవసరమైన చర్యలను చేపడుతున్నామని దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మే 15వ తేదీ నుండి ఏపీ, తెలంగాణ రాష్ట్ర ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల సిఫార్సు లేఖలపై ఇకపై బ్రేక్ దర్శనాలను యధావిధిగా కేటాయిస్తూ పునః ప్రారంభిస్తున్నామని ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

## పూడికతీత క్రమం తప్పకుండా చేపట్టండి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో మేజర్, మైనర్ డ్రైన్ కాలువలలో పూడికతీత పనులను సిల్ట్ ఎత్తివేత చర్యలను క్రమం తప్పకుండా చేపట్టాలని కమిషనర్ వైఓ నందన్ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 9వ డివిజన్ బంగ్లా తోట పరిసర ప్రాంతాలలో కమిషనర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పి.నారాయణ సూచనల మేరకు డ్రైను కాలువల పూడికతీత పనులతోపాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు నగరం మొత్తం చిన్న కాలువలు, పెద్ద కాలువలు మొత్తం డీసిల్టేషన్ పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. అవసరమైన డ్రైను కాలువల్లో గ్యాంగ్ వర్క్ చేపట్టి కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన ఆక్రమణలు, పిచ్చి మొక్కలు, ర్యాంపులు, మెట్లను తొలగించి వంద శాతం సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్ల నుంచి పేరుకుపోయిన సిల్ట్‌ను మిషన్ల సహాయంతో తొలగించడంతో దోమల ఎదుగుదలకు అవకాశం లేకుండా పోయిందని, వాటి పూర్తి నిర్మూలనకు పూడికతీత పనులు ఉపయుక్తమవుతాయని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా డివిజన్ పరిధిలోని నూతన భవన నిర్మాణాలను కమిషనర్ పరిశీలించి వాటికి సంబంధించిన కొలతలు వేసి, అనుమతులు, అసెస్మెంట్, ఇంటి పన్నులు తదితర పత్రాలను పరిశీలించారు. భవన నిర్మాణ కొలతలకు, ఇంటి పన్నుకు వ్యత్యాసం ఉండటంతో సంబంధిత రెవెన్యూ అధికారి, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు షో కాజు నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు. 24 గంటల్లో గార్బేజిల నుంచి చెత్తను సేకరించే విధంగా ప్రణాళికలు రూపొందించుకుని, ఇంటింటి చెత్త సేకరణలో తప్పనిసరిగా తడి, పొడి చెత్తను విడిగా సేకరించేలా పారిశుద్ధ సిబ్బందిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులతో పాటు ఇంటింటి చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షించాలని శానిటేషన్ విభాగాన్ని కమిషనర్ ఆదేశించారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్లు తీసుకునే విషయంలో నగర ప్రజలకు అవగాహన కల్పించి కనెక్షన్లు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డీసీపీ పద్మజకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం డిప్యూటీ సిటీ ప్లానర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న కె.పద్మజను టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం జరిగిన ఈ సభకు కమిషనర్ వైఓ నందన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ ప్రణాళిక విభాగం డీసీపీ హోదాలో పద్మజ అందించిన సేవలను కమిషనర్ ప్రశంసించారు. రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల తొలగింపు, అధికార లే అవుట్‌లపై చర్యలు తదితర అంశాలపై డీసీపీగా ఆమె తీసుకున్న విధాన నిర్ణయాలను కమిషనర్ కొనియాడారు. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగం, వార్డు సచివాలయ ప్లానింగ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు, ఎల్టిపీలు, ఇంజనీర్లు డీసీపీ పద్మజను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, నుడా సీపీఓ హిమబిందు, ఏసీపీ వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

## వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్‌ను ప్రారంభం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం చినక్రాకలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీపీఆర్ అమృత దార వాటర్ ప్లాంట్‌ను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అమృత ధార వాటర్‌ను బిందెలతో నీటిని పట్టి మహిళలకు అందించారు. అంతకు ముందు మండలం, గ్రామ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున బాణా సంచాలు పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. పురోహితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ పులిగుంట మధు మోహన్, రెడ్డి, వంటేరు జై చంద్రారెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, చేవూరు జనార్దన్ రెడ్డి, మునగాల తిరుముల రెడ్డి, పులి భాస్కర్, జి.యలమందారెడ్డి, శివారెడ్డి, మట్టుపు కొండలరావు, పులి మాల్యాద్రి, కాకి బాలయ్య, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు వేసవి కాల శిక్షణ తరగతులు




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం, గ్రామీణ ప్రాంతాలలో కోరీడ్ సంస్థ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. వేసవి కాలంలో విద్యార్థిని విద్యార్థులకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఎండల్లో తిరగకుండా మరొక నూతన క్లాసులోకి ప్రవేశిస్తారు. విద్యార్థులు అల్లరిగా తిరగకుండా వేసేవి కాలంలో ఉపాధ్యాయులచే విద్యా బోధనలను నిర్వహిస్తూ, వారిలో విద్య నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమస్య వ్యవస్థాపకులు రావేల జైపాల్ తెలిపారు. ప్రతి విద్యార్థి చిన్న వయసులోనే క్రమశిక్షణ కలిగి ఉండాలని నేటి బాలలే రేపటి పౌరులని మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరిడ్ సంస్థ సూపర్వైజర్ దంతం సునీల్ రాజ్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# అమృత ధార.. జల జాతర





- ఒకేరోజు 5 విపిఆర్ అమృత ధార వాటర్‌ప్లాంట్ల ప్రారంభం
- ఇప్పటివరకు 170 వాటర్ ప్లాంట్లు
- దప్పికగొన్న గ్రామాలకు దాహం తీర్చుతున్న విపిఆర్ ఫౌండేషన్
- పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్






**జలదంకి, మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాంతాల్లో ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలనే లక్ష్యంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ల ప్రారంభోత్సవం మంగళవారం జల జాతరను తలపించింది. ఒకేరోజు 5 వాటర్‌ప్లాంట్లను ప్రారంభించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన సేవా కార్యక్రమాలకు మరింత ఊపు తెచ్చారు. ఉదయగిరి మండలం వెంకటరావుపల్లి, కొండాపురం మండలం బీమవరప్పాడు ఎస్సీ కాలనీ, జలదంకి మండలంలోని చినక్రాక, 9వ మైలు, బ్రాహ్మణక్రాక గ్రామాల్లో విపిఆర్ అమృత ధార వాటర్‌ప్లాంట్లను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. బ్రాహ్మణక్రాకలో ప్లాంట్ ప్రారంభోత్సవం అనంతరం ఎంపీ వేమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఉదయగిరి, కొండాపురం, జలదంకి మండలాల్లో ఒకే రోజు 5 ప్లాంట్లను ప్రారంభించుకోవడం ఆనందాన్ని ఇస్తోందన్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 170 ప్లాంట్లను ఏర్పాటు చేశామని, మరో 20 ప్లాంట్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఉదయగిరి ప్రాంతానికి తన హృదయంలో ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుందని, విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొలి వాటర్ ప్లాంట్ ఇక్కడే ప్రారంభించామన్నారు. అలాగే దివ్యాంగులను ఆదుకునేందుకు నియోజకవర్గంలో దాదాపు 150 మందికి ట్రై సైకిళ్లు ఇచ్చామన్నారు. ఇంకా ఎవరైనా ఎంఐఎస్ఎస్ అయి ఉంటే తప్పకుండా వారికి కూడా అందజేస్తామని స్పష్టం చేశారు. ఉదయగిరి ప్రాంతాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని గుర్తు చేశారు. అలాగే జిల్లాకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత ఇస్తున్నారని, అనేక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ద్వారా స్థానికంగా ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. రాబోయే రోజుల్లో ఉదయగిరి ప్రాంతంలో కంపెనీలు ఏర్పాటు అయ్యి వలసలు తగ్గుతాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ల ఏర్పాటులో ఉదయగిరి ప్రాంతానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఇప్పటికే 150 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారని, మరింత మందికి ఇచ్చేందుకు ఎంపీ వేమిరెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గవ్యాప్తంగా 8 వాటర్ ప్లాంట్లను వేమిరెడ్డి ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు అదనంగా మరో ఐదు వాటర్ ప్లాంట్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో అధికంగా ఫ్లోరైడ్ సమస్య ఉందని, ఈ నేపథ్యంలో వీపీఆర్ అమృతధార ప్లాంట్లు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ పులిగుంట మధు మోహన్ రెడ్డి, ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.
















# అన్న క్యాంటీన్లను ఆదర్శంగా నిర్వహించండి : కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధి లోని అన్న క్యాంటీన్లను ఆదర్శంగా నిర్వహించేలా పర్యవేక్షించాలని నోడల్ అధికారులు, వార్డు సచివాలయ మహిళా పోలీస్, అమెనిటీస్ కార్య దర్శులను కమిషనర్ వైఓ నందన్ సూచించారు. అన్న క్యాంటీన్ల నోడల్ అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, క్యాంటీన్ల నిర్వాహకులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లను ప్రభుత్వ ఆదే శాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో పాత మున్సిపల్ ఆఫీస్, తడికల బజార్ కూడలి, ఇందిరా భవన్ రోడ్డు, ఫిష్ మార్కెట్, వెంగళరావు నగర్, మద్రాసు బస్టాండ్, రామలింగాపురం కూడలి ప్రాంతాల్లో ఏర్పాటు చేసి ప్రజలకు మూడు పూటలా ఆహారాన్ని అందిస్తున్నామని తెలియజేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 7 అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తూ వాటి నిర్వహణ తీరును మెరుగుపరిచి, ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా అన్న క్యాంటీన్లలో క్వాలిటీ, క్వాంటిటీలను మెరుగుపరిచి, ఆహారంలో రుచి శుచి ఉండేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. అన్నా క్యాంటీన్‌ల నిర్వాహకులు ప్రతీ క్యాంటీన్‌లో తప్పనిసరిగా 7మంది సిబ్బంది ఉండేలా చూసుకోవాలని, ఒక వాచ్ మెన్, ఒక టోకన్లు ఇచ్చే వ్యక్తి, ముగ్గురు సప్లయర్స్, క్లీనింగ్ చేయడానికి మరో ఇద్దరు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.ఆహారం తయారీ ప్రాంతం నుంచి క్యాంటీన్‌లకు సరఫరా చేసేందుకు, క్యాంటీన్లో ప్రజలకు వడ్డించేందుకు అవసరమైన మేరకు సిబ్బందిని పెంచుకోవడం తోపాటు తోపులాటలు జరగకుండా సెక్యూరిటీ ఏర్పాట్లను పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. సిబ్బంది హాజరు పట్టిక, విజిటర్స్ హాజరు పట్టిక, ఫిర్యాదుల పట్టికలను ప్రతి క్యాంటీన్లో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అన్ని క్యాంటీన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి క్యాంటీన్లో స్వచ్ఛమైన తాగునీరు కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, ఎప్పటికప్పుడు ఆహారపు ప్లేట్లను వేడి నీటితో శుభ్రపరచడం, అందుకోసం వాటర్ హీటర్ ఏర్పాటు, ప్లేట్లు కడిగే ప్రాంతంలో ప్లాట్ ఫాం ఏర్పాటు, రూఫ్ ఏర్పాటు, మురుగు నీరు పోవడానికి ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఆహారం అందించే వేళలను రద్దీ మేరకు పెంచడం, ఎక్కువ ఆహారం అవసరమైన క్యాంటీన్‌కు ఎక్కువ మొత్తంలో సరఫరా చేయడం వంటి అంశాలపై దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవడం, క్యాంటీన్ నిర్వహణపై ప్రజల నుంచి ప్రతి రోజూ అభిప్రాయాలు సేకరించడం, సేకరించిన అభిప్రాయాలను ఉన్నతాధికారులకు చేరవేయడం, అభిప్రాయాల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. క్యాంటీన్ల ప్రాంగణంలో పూల మొక్కలను పెంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు. అన్న క్యాంటీన్ల నిర్వహణకు సంబంధించిన ఏ ఒక్క అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఏవైనా సమస్యలు ఉంటే తప్పనిసరిగా తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు చెన్నుడు, రామ్ మోహన్ రావు, రహంతూ జానీ, డాక్టర్ చైతన్య, డాక్టర్ మదన్ మోహన్, సుధేష్ణ, శేషగిరి రావు, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులను ఆదరించాల్సిన బాధ్యత అందరిపై ఉంది



### జిల్లా పీహెచ్‌పీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వృద్ధులను, అనాథలను, నిరాశ్రయులను ఆదరించవలసిన బాధ్యత అందరిపై ఉందని పీహెచ్‌పీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. మంగళవారం, పాత మున్సి పల్ కార్యాలయంలోని నిరాశ్రయుల వృద్ధాశ్రమంలో ప్రశాంత్ మెమోరి యల్ సోషల్ సర్వీస్ సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాశ్చాత్తా నాగరికత పెరిగిన రోజుల్లో వసుదైక కుటుంబం నుండి మనిషి ఒంటరి జీవితానికి అలవాటు పడటం ప్రమాదకరంగా మారిందన్నారు. మూడు, నాలుగు తరాలు జీవించిన ఈ దేశంలో మనిషి ఒంటరిగా జీవించాల్సిన పరిస్థితి రావడం ఆవేదన కలిగిస్తుంది అన్నారు. వృద్ధాశ్రమాలు పెరగడం మన వ్యవస్థలోని లోపాలను తెలియజేస్తూ తల్లిదండ్రులపై ఉన్న గౌరవాన్ని తగ్గిస్తుందన్నారు. అడ్వకేట్ రమాదేవి గత 19 సంవత్సరాల నుంచి మృతి చెందిన తమ్ముడు ప్రశాంత్ గుర్తుగా ఈసేవా కార్యక్రమాలు చేయడం అభి నందనీయమన్నారు. సొసైటీ అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ.. తన తమ్ముడు గుర్తుగా తాను ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, వృద్ధా శ్రమాలను ఆదరించవలసిన బాధ్యత ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలపై ఉందని ఆమె అన్నారు. వృద్ధాశ్రమాలకు కుటుంబ సభ్యుల్ని పరిమితం చేయకుండా ఆదరించడం మన సాంప్రదాయంఅని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్, కీర్తన, ఈశ్వర్, గిరేంద్ర, మహాదేవ్, బన్నీ, సుమంత్, వృద్ధాశ్రమ నిర్వాహకులు సుందరం తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అనుమతుల కొరకు ప్రతిపాదనలు పంపండి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తిరుపతిలో ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ ఎంఎల్ఎన్ వరప్రసాద్‌ను బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ విడతల రమేష్ కలిసి విజ్ఞప్తి చేశారు. సోమశిల నుండి రాపూర్ గ్రామాలకు నీటి సౌకర్యం కోసం నిర్మిస్తున్న 16, 17 ప్యాకేజీ పనులను మధ్యలో నిలిపివేశారు. వన్య ప్రాణి సంరక్షణ కేంద్రం అభ్యంతరాలతో పనులు ఆగిపోయాయి. వాస్తవానికి సోమశిలబి రాపూర్ కెనాల్ పనులు ప్రారంభించిన తర్వాత పెంచలకోన అడవిలో వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని పరిగణంలోనికి తీసుకొని అటవీ అనుమతులు తేవాలనికోరారు కోరారు. 2005లో డీపీఆర్ 2006లో కాలువ నిర్మాణ సమయంలో వన్యప్రాణి సంరక్షణ కేంద్రం లేదు. అటవీ శాఖ అభ్యంతరాలు లేవు. 200 కోట్లకు పైగా పనులు చేసిన తర్వాత అటవీ అభ్యంతరం వచ్చింది. వందల ప్రాంతాల్లో పైవేల కొరకు ప్రాజెక్టుల కొరకు రైల్వేలైన్ కొరకు అభయారణ్యాలలో కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు పొంది ఉన్నారు. రాపూర్ ఫారెస్ట్‌లో వంతెనల నిర్మాణం. ఫెన్సింగ్ ఏర్పాటు చేసే విధానంలోనొ లేక భూగర్భంలో పైపులైన్ నిర్మాణం కొరకైన అటవీ అనుమతులుకు కృషి చేయాలని రమేష్ డిమాండ్ అటవీ అనుమతులు లేవని రద్దు చేసిన 16, 17 ప్యాకేజీలు పునరుద్ధరిస్తే కేంద్ర మంత్రుల ద్వారా అటవీ అనుమతులకు బీజేపీ కృషి చేస్తుందని సీఈకి వివరించారు. కండలేరు అవార్డుదారులు ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తుందని ఎదురుచూస్తూ ఏ పని చేయలేక మానసిక ఆందోళనకు గురై ఉన్నారు. కాలయాపన మూలంగా ఆదాయ వనరులు లేక యువ శక్తి నిర్వీర్యమైపోతుంది. ఉద్యోగాలు కల్పించడమో! పరిహారం అందించడమో! జీవోలను ఉల్లంఘి స్తున్నమనో! స్పష్టం చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఇరిగేషన్ వ్యవస్థ సక్రమంగా కొనసాగేందుకు ఎనిమిది వందల మంది సిబ్బంది తప్పనిసరిగా నియమించాల్సి 2005 సంవత్సరం వరకు లస్కర్లు ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులుగా బ్రిటిష్ కాలం నుండి 150 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న లస్కర్ ఉద్యోగాలను ముందు నిరుద్యోగులకు శాశ్వత ప్రాతిపదికన నియామకాలు చేసే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు.

## ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో ఛలో ఉర్దూ లైబ్రరీ



**రాపూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలో ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో చలో ఉర్దూ లైబ్రరీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉర్దూ లైబ్రరీ నిర్వాహకులతోపాటు పెద్ద మస్జీద్ కమిటీ సభ్యులు పాల్గొని ప్రజలకు అలాగే చిన్న పిల్లలకు గ్రంథాలయం దాని వల్ల కలిగే లాభాలను వివరిస్తూ లైబ్రరీ వలన కలిగే ప్రయోజనాలను విశదీకరించారు. లైబ్రరీ వల్ల చదువు కున్న వారికి చదువుకుంటున్న వారికి రిటైరైన వాళ్ళకి ప్రతి ఒకరికి ఉప యోగాలున్నాయని అందువల్ల ప్రతిరోజు ఎంతో కొంత సమయాన్ని కేటా యించి లైబ్రరీలో గడపడం వల్ల నష్టం లేదు అని, పైగా గడిపిన ప్రతి క్షణం మనలో కొత్త బలాన్ని ఇస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మౌలానా, మాజీ వైస్ ప్రెసిడెంట్ ఆరిఫ్, సిరాజ్, జీలాని, 7వ వార్డ్ మెంబర్, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ ఆరిఫా, పట్టణ తెలుగుయువత అధ్యకులు, ఏఎంసీ డైరెక్టర్ షేక్ సికందర్, లైబ్రేరియన్ సతీమా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలకు స్వీట్లు గిఫ్ట్లు పంపిణీ చేశారు.

## వీధి వ్యాపారులను గుర్తించండి : కమిషనర్ బాలకృష్ణ



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతీ లోవీధివ్యాపారం చేస్తున్న వ్యాపారులను సచివాలయం సెక్రటరీల ద్వారాసర్వే చేయవలెనని, సెక్రటరీలకు స్ట్రీట్ వెండర్స్ సర్వే ఎలాచేయాలని శిక్షణ ఇవ్వడమైనదని బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ తెలిపారు. స్ట్రీట్ వెండర్స్‌ను గుర్తించి వారికి వెండింగ్ లైసెన్స్,ఐడి కార్డులుఇచ్చి వారికి రక్షణ కల్పించబడనన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఐబీ వి.అంకయ్య సెక్రటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఒ నర్మదా సచివాలయం సెక్రెటరీస్ పాల్గొన్నారు.


## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పాఠశాల సంసిద్ధత ఉత్సవం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** విద్యా ప్రారంభానికి ముందుగా చిన్నారుల ఆసక్తి నైపుణ్యాలను అభివృద్ధి చేయటానికి ఉద్దేశించిన పాఠశాల సంసిద్ధత ఉత్సవం నెల్లూరు జిల్లాలో నెల్లూరు ప్రాజెక్టులో బాలాజీ నగర్ సెక్టార్లో అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ కరణం లక్ష్మీదేవి సూపర్వైజర్ స్వరూప, నెల్లూరు జిల్లా ప్రథం డిస్ట్రిక్ కోఆర్డినేటర్ తమలపాకుల అశోక్ కుమారి, ఎఫ్ఎల్ఎన్‌డీసీ వెంకటేశ్వర్ల, చిన్నారుల తల్లిదండ్రులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిడిపిఓ కే.లక్ష్మీదేవి మాట్లాడుతూ.. కేంద్రానికి వచ్చే చిన్నారులకు తమ అంగన్వాడీ కార్యకర్తలు ఆట పాటలతో కూడిన విద్యను అందించటంతోపాటు పిల్లలలో అన్ని రకాల అభివృద్ధులకు సంబంధించిన కార్యక్రమాలు నేర్పిస్తున్నారని తెలియజేశారు.

# రెవెన్యూ వసూళ్లకు అత్యంత ప్రాధాన్యత కల్పించండి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించేందుకు, అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవసరమైన నిధులను పన్నుల ద్వారా సేకరించిన మొత్తాల నుంచే కేటాయించగలమని, కావున రెవెన్యూ వసూళ్లకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని కమిషనర్ వైఓ నందన్ రెవెన్యూ అధికారులు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు సూచించారు. రెవెన్యూశాఖ వారాంతపు సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రీ సర్వే ద్వారా సేకరించిన వివరాల ద్వారా భవనాల పన్నులను అప్డేట్ చేయాలని సూచించారు. ఇప్పటికీ అసెస్మెంట్ లేని ఆస్తులను గుర్తించి పన్నులను నిర్దేశించాలని, పన్ను పరిధిలోకి వచ్చే అన్ని ఆస్తులను గుర్తించి పన్నులు విధించాలని ఆదేశించారు. అన్ని డివిజనులలో పునరుద్దరించనున్న పన్నుల వివరాలను స్టాంపులు, రిజిస్ట్రేషన్ ప్రభుత్వ విభాగాన్ని సమన్వయం చేసుకుంటూ సచివాలయం వారీగా ఆన్‌లైన్ చేయాలని కమిషనర్ సూచించారు. డబల్ ఎంట్రీలు, నాట్ ట్రేసబుల్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఆస్తులు, రోడ్ వైడనింగ్ లో పోయిన ఆస్తుల గత 5 సంవత్సరాల వివరాల నివేదికలను సచివాలయం వారీగా త్వరితగతిన అందజేయాలని కమిషనర్ కార్యదర్శులను ఆదేశించారు. సచివాలయాల మేరకు నిర్దేశించిన లక్ష్యాలను అడ్మిన్ కార్యదర్శుల ద్వారా పూర్తి చేయించాలని కమిషనర్



అధికారులను ఆదేశించారు. నోటీసులకు కూడా స్పందించని మొండి బకాయిదారులకు చెందిన ఆస్తులకు సంభందించిన విద్యుత్ కనెక్షన్లను తొలగించాలని నిర్దేశించారు. అదేవిధంగా రెవెన్యూ వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారు, విధులలో మెరుగైన పనితీరు కనబరచని వారు, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలలో అలసత్వం వహించిన కార్యదర్శులపై శాఖా పరమైన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీబీఎస్‌సీ ఫలితాలలో నారాయణ విద్యార్థుల ప్రభంజనం




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** పదో తరగతి, 12వ తరగతుల సీబీఎస్సీ ఫలితాలు మంగళవారం విడుదల గాక ఈ ఫలితాలలో నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నెల్లూరు నగరంలోని గోమతి నారాయణ పాఠశాల విద్యార్థులైన పదవ తరగతి ఎస్కె ఫైజా 493/500, గీతామృత 491/500, 12వ తరగతి ఎంపీసీ విభాగంలో చరణ్ ప్రీత్ 430/500, బైపీసీ విభాగంలో సుభాష్ శంకర్ 487/500, మార్కులతో విజయకేతనం ఎగరవేస్తూ నూరు శాతం ఉత్తీర్ణతను సాధించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. 500 మార్కులకు 490తో ఇద్దరు, 480కి పైగా మార్కులు సాధించిన వారు 8 మంది, 475కి పైగా సాధించిన వారు ముగ్గురు విద్యార్థులు కాగా, గోమతి పాఠశాల సగటు 402గా నిలిచి, ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం తరపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, అభినందించారు. సీబీఎస్సీ కరిక్యులమ్‌ను అనుసరిస్తూ చక్కటి ఫలితాలను సాధించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఏజీఎంలు, ఆర్ఐ, ప్రిన్సిపల్లు, కోఆర్డినేటర్, అకాడమీ డీఎన్‌లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరై అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# టిడ్కో గృహాలను అర్హులైన నూతన లబ్ధిదారులకు మంజూరు చేయండి

## కమిషనర్ వైఓ నందన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని వెంకటేశ్వరపురం, అల్లీపురం, అక్కచెరువుపాడు, కల్లూరుపల్లి లే అవుట్లలోని టిడ్కో గృహాలకు సంబంధించి మరణించిన, తిరస్కరించిన, రుణాలకు అర్హత పొందని లబ్ధిదారుల గృహాలను రద్దు చేసి అర్హులైన నూతన లబ్ధిదారులకు కేటాయించాలని కమిషనర్ వైఓ నందన్ అధికారులకు సూచించారు. టిడ్కో గృహాల రద్దు, కేటాయింపులపై టిడ్కో విభాగం అధికారులు, మెప్మా విభాగంతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కమిషనర్ నందన్ మాట్లాడుతూ.. మరణించిన లబ్ధిదారుల వారసులకు, రుణ అర్హత పొందని వారి కుటుంబ సభ్యులకు తొలి ప్రాధాన్యంగా గృహాలను కేటాయించాలని సూచించారు. బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు కుటుంబ సభ్యుల్లో మంచి సిబిల్ స్కోర్ ఉన్న వారిని అర్హులుగా గుర్తించి జాయింట్ పార్టనర్‌గా నమోదు చేయాలని సూచించారు. 365, 430 ఎస్ఎఫ్టీ ఇండ్ల ప్లాట్ల లోన్ల మంజూరుకు మెప్మా విభాగానికి పలు సూచనలు జారీ చేశారు. జూన్ నెల 12వ తేదీ నాటికి పెండింగ్‌లో ఉన్న లోన్లు అన్నిటిని క్లియర్ చేసి,




లబ్ధిదారులకు గృహాలను అందజేయాలని ఆదేశించారు. బ్యాంకు లోన్‌కు అర్హులైన లబ్ధిదారులకు రుణాల మంజూరును బ్యాంకర్లు సులభతరం చేయాలని సూచించారు. రుణాల మంజూరులో తలెత్తే వివిధ సందేహాలను నివృత్తి చేసి లోన్ అందేందుకు మెప్మా విభాగం పూర్తిగా సహకరించాలని సూచించారు. లోన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు లబ్ధిదారులను, బ్యాంకర్లతో అనుసంధానించి రుణాలు మంజూరు అయ్యేలా పర్యవేక్షించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టిడ్కో డీఈఓ రామ సుబ్బారావు, నగరపాలక సంస్థ హౌసింగ్ విభాగ సిబ్బంది, మెప్మా విభాగం సీఎంఎ, సీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.



## అన్నపగుంట పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**కావలి, మేజర్‌న్యూస్ :** వైకుంఠపురంలోని అన్నపగుంట పూడికతీత పనులను అధికారులు, నాయకులతో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనపగుంటలోకి మురుగునీరు చేరకుండా ఉండేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూడికతీత పనులు వలన సమీపంలోని బావుల నీరు కూడా కలుషితం కాకుండా ఉంటుందని తెలిపారు. ప్రజలు, అధికారులు అందరి సూచనలతో అనపగుంటకు ఒక కొత్త రూపం తీసుకువస్తామని తెలిపారు. డ్రైనేజీ మల్లింపు, అన్న పగుంట సుందరీకరణపై అధికారులకు పలు సూచనలు చేశారు.

# నేడు మంత్రి ఆనం నల్లగొండ్ల రాక

## ● ఆలయ పాలకమండలి చైర్మన్ ఎల్‌సీ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ గ్రామంలో వెలిసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈనెల తొమ్మిదో తేదీ నుండి 17వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా బుధవారం సాయంత్రం ఏడు గంటలకు రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లు నల్లగొండలకు రానున్నారని, వారికి ఘనంగా స్వాగత సత్కారాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి తెలిపారు. కావున భక్తాదులు అతిగా సంఖ్యలో హాజరై వారి రాకను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## మోటార్ బైకు చోరీ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని జువ్వి గుంట పాలెం గ్రామానికి చెందిన నల్లబోతుల రమేష్ మోటార్ బైక్ చోరీకి గురైన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది బాధితుడు తెలిపిన వివరాల మేరకు. రమేష్ తన బైక్‌ను తన ఇంటి ముందు రోజు మాదిరిగా బైకు నిలిపాడు భోజనానంతరంతన ఇంట్లో నిద్రకు ఉపక్రమించారు. తెల్లవారు లేచేసరికి ఇంటి ముందున్న బైక్ కనిపించకపోవడంతో చోరీ జరిగినట్టు భావించి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కృష్ణవేణి




**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బీ.కృష్ణవేణి బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు డీకే కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకురాలు గా పని చేస్తూ పదోన్నతిపై రాపూరు కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీ అయ్యారు. ఆమె గతంలో రాపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకురాలుగా పని చేశారు.

## కిషోరీవికాసం వేసవి ప్రత్యేక శిక్షణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కిషోరీ వికాసం వేసవి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యా వైద్యం పోలీస్ వెలుగు సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మే 2నుండి జూన్ 10వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఐసీడీఎస్ సూపర్వైజర్ షేక్ షకీల తెలిపారు. ఈ కార్యక్రమం 12 సెషన్లుగా జరుగుతాయని తెలిపారు. అందులో భాగంగా మంగళవారం 4వ సెక్షన్‌ను ప్రతి అంగన్వాడీ కార్యక్రమంలో జరిపించారు. ఈ కార్యక్రమంలో వారంలో ప్రతి మంగళ శుక్రవారం కిశోర బాలికలు బాలురకు అవగాహన కల్పించాల్సి ఉందని తెలిపారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో బాలల హక్కులు పరిరక్షణ ఫోక్సో చట్టం గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బాల్యవివాహాలను అడ్డుకోవడం అన్నారు. బాల్యవివాహాలు వాటి వల్ల జరిగే అనర్థాలను తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. బాల బాలికలను చైతన్యవంతులుగా చేయడం బాలికల హైజిన్ గురించి అవగాహన కల్పించడం ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమాలను మహిళాపోలీసులు పర్యవేక్షించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు మహిళా పోలీసులు ఉన్నారు.

# కోవూరును ఇండ్రస్ట్రియల్ హబ్‌గా మారుస్తాం..

- నిరుద్యోగ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనకై సీఎం కృషి
- ఉద్యోగ సాధనకై నిరంతర కృషి చేయండి
- వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోండి
- దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే వుంది
- యువత స్వయం ఉపాధి దిశగా కృషి చేయాలి
- జాబ్ మేళాలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోనిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుస్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ రూపొందించారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని సిద్దార్ధ కళాశాలలో ఎపి స్కిల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ సంస్థ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాబ్ మేళాకు హాజరైన యువతకు దిశా నిర్దేశం చేస్తూ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిఉద్వేగంగా ప్రసంగించారు. పిల్లలను ప్రయోజకులుగా చూడాలన్న తల్లి తండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆమె యువతకు హితోపదేశం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకై ప్రభుత్వమే స్కిల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయ మన్నారు.నచ్చిన ఉద్యోగ వేటలో సమయం వృధా చేయకుండా అందుబాటులో వున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు. అవసరమైతే సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ దిశగా ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. పరిశ్రమల స్థాపన ద్వారా నెల్లూరు జిల్లా యువతకు ఉపాధి కల్పించే దిశగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో కోవూరు నియోజకవర్గాన్ని ఇండ్రస్ట్రియల్ హబ్ గామారుస్తానన్నారు. నిరాశ నిస్పృహలు దరి చేరనీయకుండా సాధిస్తామని ధృడ సంకల్పంతో అడుగు ముందుకేయాలని తన మేటివేషనల్ ప్రసంగంతో యువతీ యువకులలో ఉత్సాహం నింపారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2 మోగా జాబ్ మేళాలు నిర్వహించి 2 వేలకు పైగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. ప్రతి ఒక్కరు ఎసి రూములు 4 డిజిట్ సాలరీ ఆశిస్తూ వచ్చిన చిన్న చిన్న అవకాశాలను వదిలేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిఆవేదన వ్యక్తం చేశారు. తన విజయం కోసం నిస్వార్ధంగా పని చేసిన యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. బుచ్చిరెడ్డిపాళెం జాబ్ మేళాకు హాజరైన యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జాబ్ మేళా నిర్వహిస్తున్న ఏపీ స్కిల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ అధికారులను కోరారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు కుట్టు మిషన్లు ఇచ్చి స్వయం ఉపాధికి కృషి చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ దేవలెప్మెంట్ అధికారి ఖయ్యాం ఖాన్, సెట్నల్ అధికారి నాగేశ్వరరావు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి వినయ్ కుమార్, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, తహాశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీహరి టీడీపీ నాయకులు బత్తల హరికృష్ణ, ఎంవి శేషయ్య, కోడూరు కమలాకర్‌రెడ్డి, టంగుటూరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నృసింహుడుకి వైభవంగా..

# వసంతోత్సవం, చక్రస్నానం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోనలో శ్రీపెనుశీల లక్ష్మీ నరసింహస్వామి స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారికి వైభవంగా చక్రస్నానం చేయించారు. గత ఐదు రోజులుగా పెంచలకోన ఆలయ అర్చకులు, టీటీడీ వేద పండితులు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శ్రీ పెనుశీల లక్ష్మీ నరసింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి దేవిల ఉత్సవమూర్తులను తిరుచ్చిపై కొలువుతీర్చి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి వసంతోత్సవం నిర్వహించి, స్వామి వారిని ఆలయ మాడ వీధుల్లో వైభవంగా ఉరేగించారు. అనంతరం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, దేవస్థానం అధికారులు, ఆలయ అర్చకులు కుటుంబాలు ఉత్సహంగా వసంతాలు చల్లుకోని, డప్పులు వాయిస్తూ, నృత్యాలు చేస్తూ శ్రీవారి నందన వనంకి చేరుకొని స్వామి అమ్మవార్లకు స్నాపన తిరుమంజనం నిర్వహించారు.. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవా యిద్యాల నడుమ శ్రీ పెనుశీల లక్ష్మీ నరసింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత ఉత్సవమూర్తులకు, శ్రీవారి సుదర్శన చక్రతాళ్వార్‌ను శ్రీ వారి నందనవనంలో



ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పుష్కరిణిలో నీళ్లల్లో మూడు సార్లు ముంచి.. అనంతరం స్వామి అమ్మవార్లతోపాటు ఆలయ అర్చకులు, అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పుష్కరిణిలో మునిగి చక్రస్నానాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, పీర్ల సోమయ్య యాదవ్, ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి, రామయ్య స్వామి తదితరులు ఉన్నారు.





### గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన

# శ్రీ నారసింహుడు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో ఉన్న నీలగిరి పర్వతంపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి యజవాహనంపై భక్తులను అనుగ్రహించారు. హైందవ సనాతన ధర్మంలో గజవాహనానికి విశిష్ట ప్రాధాన్యత ఉంది. రాజసానికి ప్రతీక మద గజం రణరంగంలో గానీ ఉత్సవాలలో కానీ గజానిదే అగ్రస్థానం అటువంటి వాహన సేవలో గజేంద్రుడు శ్రీ స్వామివారిని వహించినట్లు భక్తులు సదా నరసింహుని హృదయ పూర్వక వహించి స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ పాలక మండలి చైర్మన్ ఎల్ చిన్న కొండారెడ్డి తెలిపారు.

**గజవాహనం కర్మ విముక్తి :** నిద్ర లేవగానే ఐశ్వర్యానికి ప్రతీకైనా ఏనుగును దర్శించడం వలన భోగభాగ్యాలు అభివృద్ధి అవుతాయి మంగళకరమైన గజరాజుకు అతిశయమైన మంగళత్వం కలిగించేందుకు శ్రీ స్వామి వారు తన సార్వభౌమత్వాన్ని భక్తులకు తెలిపేందుకు గజవాహనంపై ఊరేగుతారు. ఏనుగు ఓంకారిణి విశ్వానికి సంకేతం స్వామి ప్రణవ స్వరూపుడు విశ్వాకారుడు కనుక గజరాజు పై ఊరేగడం సముచితం ఈ ఉత్సవం మనలోనే అహంకారం తొలగితే మనపై రక్షకుడుగా భగవంతుడు ఉంటాడని సంగతి గుర్తుంచుకోవాలన్నారు. ముందుగా ఉభయకర్తలైన నంబూరి మనోజ్ లతా దంపతులు సమర్పించిన పూజా సామాగ్రితో స్వామివారికి అభిషేకములు హెూమాధి కార్యక్రమాలు జరిపించారు. తిరుమల వేద పండితులు తనూజ్ విష్ణువర్ధనాచార్యులు ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో స్వామివారి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ పాలకమండలి చైర్మన్ ఎల్ సి.కొండారెడ్డి కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని కనులారా దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు.

## అంతర్జాతీయబాక్సింగ్ పోటీల్లో విజేతగా బి.చిరువెళ్ళ విద్యార్థి విజయ్




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బోయలచిరువెళ్ళకు చెందిన మచ్చా భాస్కరరెడ్డి కుమారుడు మచ్చా విజయకుమార్ అనే విద్యార్థి అంతర్జాతీయస్థాయిలో బాక్సింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభచూపి ద్వితియస్థాయిలో నిలిచాడు. చెన్నైలోని ఎంజిఆర్ యూనివర్శిటిలో ఫైనల్ బిటెక్ చదువుకుంటున్న విజయకుమార్ గతంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి బాక్సింగ్ టోర్నమెంట్స్‌లో పాల్గొని ప్రతిభచూపి పలు పతకాలను ఆయా స్థాయిలో కైవసం చేసుకున్నాడు. ఈదపా గోవాలో జరిగిన అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్స్ (సౌత్‌ఏషియల్‌ఇంటర్నేషనల్ ఛాంపియన్ షిప్)లో ఇండియా తరపున విజయకుమార్ పాల్గొని ద్వితియస్థానంలో నిలిచి వెండిపతకాన్ని సాధించారు. గోవా మంత్రులు, అధికారుల చేతుల మీదుగా పతకాన్ని, ప్రశంశాపత్రాన్ని అందుకున్నారు. గతంలో కూడా ఆయన బాక్సింగ్‌లో అత్యంత ప్రతిభచూపి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌చేతులమీదుగా అవార్డులు, పతకాలు, ప్రశంశాపత్రాలు పొందాడు. విజయకుమార్ అంతర్జాతీయస్థాయిలో పతకం పొందడంపట్ల అత్యంత సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించేలా కృషిచేస్తానన్నాడు. విజయకుమార్ తల్లిదండ్రులు కూడా ఎంతగానో సంబరపడ్డారు. అంతర్జాతీయస్థాయి పతకం పొందిన విజయకుమార్‌ను బి.చిరువెళ్ళ మాజీ సర్పంచ్ కరేటి హజరత్‌రెడ్డి, పలువురు గ్రామస్థులు, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు అభినందించారు.

# గిట్టుబాటుధరలేక అల్లాడుతున్న పొగాకు రైతులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పొగాకు పంటకు గిట్టుబాటుధరలేక రైతులు సతమతమవుతున్నారని, తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందంటూ అల్లాడుతున్నారని మండల రైతుసంఘ ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం డి.సి.పల్లి పొగాకువేలంకేంద్రంలో అమ్మకాలను తమ సంఘ నాయకులు మూలి వెంగయ్య, జి.లక్ష్మీపతి, ఎం.పుల్లయ్యలతో కలిసి పరిశీలించామని, రైతులతో మాట్లాడామని, వేలంకేంద్ర నిర్వహణాధికారితో కూడా మాట్లాడామన్నారు. పొగాకు ఉత్పత్తికి కనీస గిట్టుబాటు ధర లభించలేదని రైతులు తీవ్ర ఆవేదనతో తెలిపారన్నారు. గత రెండేళ్ళు పొగాకుకు ఓమోస్తరు ధరలు లభించడంతో ఈదపా రైతులు కాస్తంత అధికంగా పంటసాగుచేశారన్నారు. పొగాకుసాగుకు పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. గత ఏడాదికన్నా ఈదపా అధికంగా ధరలభిస్తేనే గిట్టుబాటు కాగలదని రైతులు భావిస్తుండగా కొనుగోళ్ళలో పోటీ లేకపోవడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకొనకపోతుండడంతో రైతులకు తగిన గిట్టుబాటు ధర లభించక తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రసాద్ పేర్కొన్నారు. తాము అధికారులతో మాట్లాడగా కొనుగోళ్ళకు కేవలం ఒక్క ఐటిసి కంపెనీమాత్రమే పాల్గొంటుందని చెప్పారన్నారు. ఒక్క కంపెనీ పాల్గొంటే వేలం విధానం నిరర్ధకమేకదా అని ఆయన పేర్కొన్నారు. పాల్గొన్న ఆ ఒక్క కంపెనీ పోటీలేనందున ఇష్టారాజ్యంగా తక్కువ ధరలకు పొగాకును కొనుగోలు చేస్తుందని, రైతులు అనివార్యం కాబట్టి వేలంకేంద్రంలోనే అమ్మకాలు సాగించాల్సి ఉందన్నారు. వేలంలో ఒక్క కంపెనీమాత్రమే పాల్గొంటున్నా ఈపరిస్థితిని ప్రభుత్వాలునియంత్రించడం లేదని, గతంలో రైతునిధి ఏర్పాటు చేస్తామని, ఎస్‌టిసిని రంగంలోకి దింపి కొనుగోళ్ళు ప్రభుత్వమే చేసేలా పోటీ పెంచుతామని ఇచ్చిన హామీలు ఏమాత్రం అమలుకునోచుకోలేదు. ఈ పరిస్థితి చూస్తుంటే రైతుల తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, వారికి గిట్టుబాటు ధర లభించేలా, కొనుగోళ్ళలో పలు కంపెనీలు పాల్గొనేలా రైతులతో కలిసి ఆందోళనలు సాగిస్తామని ప్రసాద్ హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రసాద్ డిమాండ్ చేశారు.

# బాలికాహక్కుల పట్ల అవగాహన అవసరం : సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కిషోరబాలికలకు బాలికాహక్కుల చట్టాలపట్ల అవగాహన అవసరమని, తద్వారా రక్షణ పొందగలరని, తగినఅవగాహన కల్పించడం, చైతన్యపరచడం లక్ష్యంగా కిషోరవికాసం కార్యక్రమాన్ని వేసవిలో శిక్షణా కార్యక్రమంగా ప్రభుత్వం రూపొందించిందని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో మండలంలోని మహిమలూరు అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆమె అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కిషోరబాలికలు తీసుకోవాల్సిన ఆహారం, పాటించాల్సిన వ్యక్తిగతజాగ్రత్తలను ఆమె వివరించి అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని కిషోరబాలికలకు తగిన అవగాహన కల్పించాలని కోరారు. కిశోరవికాసం కార్యక్రమం మే2వ తేదీ ప్రారంబించి జూన్10వతేదీ వరకు నిర్వహించాల్సి ఉందని, గ్రామాల్లో ఈ కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రచారం గావించి కిశోరబాలికలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలను కోరారు. ఈకార్యక్రమంలో భాగంగా మంగలవారం బాలల హక్కుల రక్షణ, పివోసిఎస్‌వో చట్టం గురించి అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. హక్కుల పరిరక్షణ, చట్టాల గురించి కిషోరబాలికలు, వారి తల్లిదండ్రులకు తగిన అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో మహిమలూరు సర్పంచ్ పి.చంద్రశేఖర్, ఎంఎస్‌కె, ఏఎన్ఎం, ఆశాకార్యకర్త, సచివాలయ సిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు కేశవరత్నమ్మ, రాములమ్మ, నాగేశ్వరమ్మ, శారదాజయకుమారి, కిషోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# కిశోరవికాసం పట్ల అవగాహన ఆవశ్యకం : సూపర్‌వైజర్ నారాయణమ్మ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కిశోరవికాసం ప్రభుత్వ లక్ష్యమని, అందుకుగాను వేసవిలో ప్రత్యేక కార్యక్రమం రూపొందించిందని,అందరికీ అవగాహన అత్యంతావశ్యకమని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవ నారాయణమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం వెన్నవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో ఆమె అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కిశోరబాలికలు తీసుకోవాల్సిన ఆహారం, పాటించాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించి అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని కిశోరబాలికలకు తగిన అవగాహన కల్పించాలని బాలలహక్కుల పరిరక్షణ, పివోసిస్ చట్టం గురించి ఆమె వివరించారు. కిశోరవికాసం కార్యక్రమం మే2వతేదీ ప్రారంబించి జూన్10వతేదీ వరకు నిర్వహించాల్సి ఉందని, గ్రామాల్లో ఈ కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రచారం గావించి కిశోరబాలికలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని రత్నమ్మ అంగన్‌వాడీ కార్యకర్తలను కోరారు. అందులోభాగంగా మంగళవారం



బాలల హక్కులరక్షణ, పివోసిఎస్‌వో చట్టం గురించి వివరించామన్నారు. కిషోరబాలికలు, వారి తల్లిదండ్రులు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, భద్రత, రక్షణ, హక్కులు, తదితర అంశాలపట్ల అవగాహన పెంపొందించుకోవాలని నారాయణమ్మ కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త పెంచలమ్మ, ఆశాకార్యకర్త, కిషోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# దేపూరులో వైద్యశిబిరం..



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం దేపూరులో మంగళవారం నారాయణ ఆరోగ్యమస్తు కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా సర్పంచ్ రావిళ్ళ వెంకటేశ్వర్లు ప్రారంభించి పర్యవేక్షించారు. కంటి వ్యాధులు, చర్మవ్యాధులు, సాధారణవ్యాధులు, చిన్నపిల్లల వ్యాధులు, గర్భకోశవ్యాధుల నిపుణులు హాజరై 300మందికి వైద్య పరిక్షలు నిర్వహించారు. వారికి అవసరమైన మందులను కూడా అందజేశారు. కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించిన వారికి వాహన సౌకర్యంతోపాటు ఉచిత ఆపరేషన్లు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామప్రముఖులు కొల్లా ఆదిశేషయ్య,రావిళ్ళ సురేష్, నాయుడుపెంచలనాయుడు, దొడ్ల సుమన్, సిద్దవటం ఆదిశేషారెడ్డి, కర్నం వెంకటసుబ్బయ్య(ఉపసర్పంచ్), తూమాటి తిరుపతినాయుడు, కొల్లి తిరుపతి, కంఇటివైద్యనిపుణులు డాక్టర్ వెంకటరమణయ్య, ఇఎన్‌టి నిపుణులు డాక్టర్ సోనీ, జనరల్‌సర్జన్ డాక్టర్ రవికిరణ్, గైనకాలజిస్ట్ డాక్టర్ రాశి, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కోర్సు ప్రయోజనకరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పదవతరగతి విద్యాభ్యాసం పూర్తిచేసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ కోర్సు ప్రయోజనకరంగా ఉంటుందని ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి మెకానికల్ విభాగం అధ్యాపకురాలు షేక్ సల్మా పేర్కొన్నారు. మంగళవారం ఆమె పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వతరగతి విద్యార్థులతో ప్రత్యేక అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ప్రసంగిస్తూ సాంకేతికపరమైన పాలిటెక్నిక్ కోర్సు అభ్యశిస్తే అనంతరం ఉద్యోగావకాశాలు లభిస్తాయని, ఇంజనీరింగ్ కోర్సు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కోర్సు పూర్తిచేసిన వారు చిన్నవయస్సులోనే ఉద్యోగాలు పొంది స్థిరపడగలరని ఆమె తెలిపారు. విద్యార్థులు ఆలోచించి టెన్త్ పూర్తయ్యాక పాలిటెక్నిక్ కోర్సులో చేరేందుకు యత్నించాలని సల్మా కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిప్పిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, డాక్టర్ ఎం.ప్రసాద్, ఆదిశేషయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంచే క్లినిక్ ప్రారంభం నేడే



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బుధవారం ఉదయం 10గంటలకు ఆత్మకూరులో పిఎస్‌బి హెల్త్‌కేర్ క్లినిక్‌ను ప్రారంభించనున్నారు. ప్రముఖ ఎముకలు, కీళ్ళు, నరాలు, వెన్నుపూస వైద్యనిపుణులు డాక్టర్ పి.ఎస్‌బి శ్రీనివాసులు, చిన్నపిల్ల వైద్యనిపుణులు డాక్టర్ ఏ.అమరజ్యోతిలు స్తానిక స్కార్స్‌సిటీ ఆవరణలో బిఎస్ఆర్ జూనియర్ కాలేజి ఎదురుగా ఈ క్లినిక్‌ను నిర్మించారు. అనాదిగా ప్రముఖ వైద్యనిపుణులుగా పేరుగాంచిన డాక్టర్ పిఎస్‌బి శ్రీనివాసులు ఆత్మకూరులో తమ వైద్యసేవలు అందుబాటులో ఉండాలన్న లక్ష్యంగా ఈ హాస్పిటల్‌ను ఏర్పాటు చేశారు. తమ క్లినిక్‌ను బుధవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభిస్తారని, స్థానిక నిత్యాన్నదాత, నిరంతర సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించే దాత, శ్రీ సాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, స్తానిక కెకెఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ జి.సుధాకర్‌రెడ్డిలు అతిథులుగా హాజర వుతారని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి ప్రజలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, తమవద్ద సేవలందుకున్నవారు, హితులు, సన్నిహితులు హాజరై ఆశీస్సులందజేయాలని డాక్టర్ పిఎస్‌బి శ్రీనివాసులు, డాక్టర్ అమరజ్యోతిలు కోరారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరూ పై ఉండాలని జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా ఆయన 1000 పైగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున మాట్లాడుతూ.. గత వందేళ్లుగా వంశపారపర్యంగా తన కుటుంబ సభ్యులు ఈ అన్నదాన కార్యక్రమాన్ని రెండు రోజులు పాటు నిర్వహిస్తామని తెలిపారు. ఆ ఆనవాయితీని నేను కొనసాగిస్తున్నానని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని చెప్పారు. పెద్ద ఎత్తున భక్తులు వస్తున్నారని అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలకుండా అధికారులు చర్యలు చేపట్టారని అన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారని నూనె మల్లికార్జున యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నేత పెయ్యల పవన్, తాల్లూరి వెంకట్, బీజేపీ నాయకులు హాజరత్, నిజాం శివ, చంటి, మహేష్, దినేష్, జనసేన నాయకులు వీరమహిళలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం సంస్థాగత ఎన్నికలకు అధిష్టానం శ్రీకారం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలకు శ్రీకారం చుట్టింది. త్వరలో పార్టీకి నూతనకమిటీలు అన్ని స్థాయిల్లో ఏర్పాటుకు అధిష్టానం నిర్ణయం తీసుకొని ఆ పార్టీశ్రేణులకు ఎన్నికల విధివిధానాలను గురించి ఆదేశాలిచ్చింది. నియోజకవర్గ ఎమ్మెల్యే లేదా ఇన్‌చార్జ్,పరిశీలకులు పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పార్టీ కార్యకర్తలనుండి బూత్, యూనిట్, క్లస్టర్,మండల, డివిజన్, విలేజ్, వార్డు కమిటీల ప్రతిపాదనలు తీసుకోవాలని, పార్టీ ఎన్నికల మీటింగ్‌లో వచ్చిన ప్రతిపాదనలను ఆన్‌లైన్‌లో నమోదుచేయాలని సూచించారు. వచ్చిన ప్రతిపాదనలపై పార్టీశ్రేణులు, ప్రజలనుండికూడా రాష్ట్ర పార్టీ అభిప్రాయం తీసుకుంటుందన్నారు. ఫీడ్‌బ్యాక్ 70శాతంకన్నా ఎక్కువగా ఉంటే ఆటోమేటిక్‌గా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. 70శాతంకన్నా తక్కువగా ఉంటే ఎలక్షన్‌కమిటీ ఇన్‌చార్జ్,పరిశీలకులతో విచారించి తదుపరి కార్యాచరణ అమలుచేస్తామన్నారు. యూనిట్ఇన్‌చార్జ్‌లు తమ పరిధిలోని గ్రామ, వార్డు ప్రెసిడెంట్, బూత్ఇన్‌చార్జ్‌లతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్లస్టర్ ఇన్‌చార్జ్‌లను మండల అధ్యక్షులతోపాటు ప్రతి పార్లమెంటు స్థాయిలో జరిగే సమావేశాలకు తప్పనిసరిగా ఆహ్వానించాలన్నారు. గ్రామ అధ్యక్షులతోపాటు యూనిట్ ఇన్‌చార్జ్‌ని అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగే సమావేశాలకు పిలవాలని, వారిని సమన్వయం చేసుకుంటూ పనిచేయాలనిపేర్కొన్నారు. గ్రామపార్టీ అధ్యక్షులు, బూత్ఇన్‌చార్జ్‌లు టీమ్‌వర్క్‌గా పనిచేయాలని, పార్టీ గ్రామ అధ్యక్షులు, బూల్ఇన్‌చార్జ్‌లు యూనిట్ ఆధ్వర్యంలో పనిచేయాలని కూడా తెలిపారు. క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ఇన్‌చార్జ్‌లు మండల ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో పనిచేయాలని సూచించారు. క్లస్టర్ , యూనిట్, బూత్, మండల, డివిజన్, విలేజ్, వార్డు, పార్టమెంట్ కమిటీలు, అనుబంధ విభాగాలతో సహా అన్నింటిని మహానాడుకన్నా ముందుగా పూర్తిచేయాలని అధిష్టానం ఆదేశించింది. నామినేటెడ్ పదవులు దక్కనివారికి పార్టీ పదవులివ్వాలని కూడా నిర్ణయించారు. పాతకమిటీలన్ని రద్దయ్యాయని పేర్కొన్నారు. త్వరలో అన్ని స్థాయిలో పార్టీ నూతన నాయకులు కమిటీలుగా నియమితులు కానున్నారు. ఆశావహులు ఇప్పటినుండే తమవంతుగా ప్రయత్నాలు సాగించే పరిస్థితి ఏర్పడింది.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ : కావలి ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద 18 మంది లబ్ధిదారులకు సంబంధించిన రూ.19,94,427 చెక్కులను కావలి శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రూ.3,78,53,633 లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు కావలి నియోజకవర్గంలో పంపిణీ చేశామని తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రాక్షస పాలన అంతమొందించి ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఆస్వాదిస్తూ జూన్ 4న తేదీ నాటికి సంవత్సరం పూర్తి కావస్తుంది అని తెలిపారు. ఈ సంవత్సర కాలంలో ఎమ్మెల్యేగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజల ముందుకు వచ్చి ప్రజా సమక్షంలోనే వివరిస్తానని తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయి 11 నెలలు అవుతున్న తరుణంలో ఇప్పటివరకు కావలి నియోజవర్గం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం 558 అప్లికేషన్లని ముఖ్యమంత్రికి పంపడం జరిగిందని, ఈరోజుకి 373 అప్లికేషన్లకు సంబంధించినటువంటి అమౌంట్లు రావడం జరిగిందని తెలిపారు. కావలి నియోజక వర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయం అందించినందుకు వారికి జీవితాంతం కావలి తెలుగుదేశం పార్టీ కృతజ్ఞతగా ఉంటుందని, వారి నాయకత్వంలో ఎప్పుడు కూడా మేమందరం కూడా పని చేస్తామని తెలిపారు. చాలా మంది వైద్యశాల నుంచి బిల్లులు తెచ్చుకొని ఇంట్లో పెట్టుకొని ఆరు నెలలకో, ఏడు నెలలకో మా దగ్గరికి వస్తున్నారని, అలా కాకుండా హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన నెల రోజుల లోపలే ఆ రిపోర్టన్నీ మాకు సబ్మిట్ చేస్తే మా కార్యాలయం నుండి ముఖ్యమంత్రి



సహాయ నిధికి పంపడం జరుగుతుందని తెలిపారు. కావలి ప్రశాంతంగా ఉండాలి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడాలి, ఏ ఒక్కరు కూడా డబ్బులు లేక ఆరోగ్యాన్ని పాడు చేసుకోకూడదు, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇబ్బందులు పడకూడదు, ఎంతటి జబ్బుకైనా ఆపరేషన్ చేయించుకుంటే ఎంతో కొంత చేయుత నేను ఇస్తానని చెప్పి, ఈ రోజున మన కావలికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకం ప్రత్యేక వైద్య శిబిరం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని బ్రహ్మదేవి గ్రామం పంచాయతీలో మంగళవారం జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారులు హాజరయ్యారు. శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ శాంతి, డాక్టర్ జోత్స్నా, రావే విద్యార్థులు, హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ ఏవీఎస్ శాస్త్రి సూపర్వైజర్ ప్రమీల, ఏఎన్ఎం చంద్రకళ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కొంతమందికి వివిధ వ్యాధులకు సంబంధించి వైద్య ఆరోగ్య పరిక్షలు జరిగినాయి. దీర్ఘకాలిక వ్యాధులు బీపీ, హిమోగ్లోబిన్, మధుమేహం పరీక్ష చేసి వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసినారు. కీళ్ల నొప్పులు జ్వరాలు, దగ్గు సమస్యలకు చికిత్స చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్ శాస్త్రి మాట్లాడారు. ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఎండ వేడిమి నుండి తట్టుకోవాలంటే ఓఆర్ఎస్ తీసుకోవాలన్నారు. ఆరోగ్య జాగ్రత్తల గురించి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ నిఘా నీడలో కొనసాగుతున్న నెల్లూరు జిల్లా



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సూచనల మేరకు, సంబంధిత డీఎస్పీ ఆధ్వర్యంలో ఆయా సీఐ, ఎస్ఐ ల సమక్షంలో డ్రోన్‌తో, నెల్లూరు పట్టణ, శివారు, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించి, పట్టణ సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా మంగళవారం అడ్డు కట్టు వేస్తున్నారు. నెల్లూరు జిల్లాలోని శివారు ప్రాంతాలలో నేరాలకు చెక్ పెడుతూ, జల్లెడ పడుతున్నారు. అందులో భాగంగా నేడు ఓపెన్ డ్రింకింగ్ పై ఉక్కుపాదం మోపుతూ కేసులు నమోదు చేస్తున్నారు.నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న నిశితమైన ప్రదేశాలను ముందుగా గుర్తించి, పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులు, నదీ తీరాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.ఎవరైన చట్ట వ్యతిరేక మరియు క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరికలు జరిచేశారు. జిల్లాలో ఇకపై సాంకేతికతతో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రించుటకు వినూత్న చర్యలు తీసుకుంటున్న నెల్లూరు పోలీసులు. ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కి తెలపాలని కోరారు.

# మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గం పరిధిలోని పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సొసైటీ సేవా కార్యక్రమాలలో భాగంగా దర్గామిట్ట ప్రగతి నగర్ మెయిన్ రోడ్ వద్ద మజ్జిగ చలివేంద్రం కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 600 మందికి పైగా చల్లటి మజ్జిగను పాదచారులకు, వాహనదారులకు అందించటం జరిగింది. అదేవిధంగా చుట్టు ప్రక్కన పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు, రిక్షా కార్మికులకు, వయోవృద్ధులకు వారి దగ్గరికి వెళ్లి వారికి అందించడం జరిగింది. మండుటీ ఎండలు తగ్గే వరకు ఇలాంటి చల్లటి మజ్జిగ కార్యక్రమలు నిర్వహిస్తామని సంస్థ వ్యవస్థాపకుడు కొగిలి రమేష్ రాజు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామానికి చెందిన మన్నెం రాంబాబు, నవ్య కుమారుడు జ్యోతి స్వరూప్ జన్మదినం పురస్కరించుకొని కుటుంబ సభ్యులు మన్నెం రమణయ్య, మన్నెం లక్ష్మణరావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కోగిలి రమేష్ రాజు, కోశాధికారి జవాజి కమల్‌నాథ్, సౌత్ మోపూర్ గ్రామ యువ నాయకులు షేక్ కరీం బాషా, సంస్థ సభ్యులు ధనలక్ష్మి, నరేష్‌బాబు, యశ్వంత్, బాలాజీ, సాయి, మనోజ్ కుమార్, విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు రైల్వే స్టేషన్‌లో గంజాయి స్వాధీనం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ నేతృత్వంలో నెల్లూరు, కావలి, గూడూరు రైల్వే పోలీసు సిబ్బంది, ఆర్‌పిఎఫ్, బిడి టీమ్, లోకల్ పోలీసులు బృందాలుగా ఏర్పడి ప్రస్తుతం నెలకొన్న పరిస్తితులను దృష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాల అక్రమరవాణాకు సంబంధించి తనిఖీలలో భాగంగా, 12వ తేదీ రాత్రి సమయంలో నెల్లూరు, కావలి, గూడూరు రైల్వే స్టేషన్లలో ఒరిస్సా నుండి బెంగళూరు, చెన్నై వైపు నుండి వచ్చే రైళ్లలో ఏకకాలంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం స్థానికైనా ఏర్పడిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు రైల్వే స్టేషన్ లో రైలు నెంబర్ 17479, పూరి–తిరుపతి ఎక్స్ప్రెస్ జనరల్ బోగిలో 6 కిలోల గంజాయి కలిగిన రెండు బ్యాగులను గుర్తించి వాటికి సంబధించిన ఇద్దరు వ్యక్తులు మొహమ్మద్ ఉబాయ్, సాదిక్‌లను అదుపులోనికి తీసుకుని, గంజాయిని సీజ్‌చేసి కేసు నమోదు చేశారు.

## నుడా అధికారులతో సమీక్షించిన వైస్ చైర్మన్



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ కె.కార్తిక్ మంగళవారం తొలిసారి నుడా కార్యాలయానికి వచ్చారు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తో కలిసి ఆయన చాంబర్లో నుడా వైస్ చైర్మన్ కార్తీక్ అధికారులతో నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పై సమీక్షించారు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో జరుగుతున్న పనులు, జరిగిన పనులు, వివిధ అభివృద్ధి పనులు, లేఔట్‌లకు సంబంధించి చర్చించారు. చేపట్టవలసిన కార్యక్రమాలపై వారితో మాట్లాడారు. ఈ సమావేశంలో నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఇన్చార్జి సెక్రెటరీ పెంచల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఈశ్వర్ రాజు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ హిమబిందు, ప్లానింగ్ ఆఫ్ సర్ హిమబిందు, ఏపీవో మురళి, ఇన్‌చార్జ్ ఈఈ మనోహర్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ హేమలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.